క్లుప్తంగా

జవాన్‌కు సత్కారం



జవాన్ బ్రహ్మానందరెడ్డిని అభినందిస్తున్న జార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్

పామిడి: ఇండియా–పాక్ మధ్య యుద్ధంలో భాగంగా సిందూర్ ఆపరేష్ సక్సెస్‌కు ఎంతో శ్రమించి సైనికులకు తర్ఫీదు నిచ్చిన సైనిక శిక్ష కులకు తెలంగాణ స్థాపన దివస్ సందర్భంగా సోమవారం జార్ఖండ్ రాజ్‌భవన్‌లో అభినం దన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పామిడి మండలం కాలాపురం గ్రామవాసి, ఆర్మీ సైనికుడు కే బ్రహ్మానందరెడ్డిని జార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్ సత్కరించారు. ఇం దుకు స్థానిక సరస్వతీ ఉన్నత విద్యామందిరం అధ్యాపకులు, పట్టణవాసులు జవాన్‌కు అభి నందనలు తెలిపారు.

సన్మానం



విజయభాస్కర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

గుత్తి: గుత్తి కోటను అభివృద్ధి చేయడానికి కృషి చేయడంతో పాటు కోటలో యోగాంధ్ర కార్య క్రమానికి సహకరించినందుకు గుత్తి కోట సం రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ భాస్కర్‌ను కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివ్ నారాయణ్‌శర్మసన్మానించారు. అలాగే మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియాను కలె క్టర్ ప్రశంసించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని చక్కగా ఏర్పాటు చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ మాట్లాడుతూ గుత్తి కోట ఉత్సవాలకు రూ. 50 లక్షలు మం జూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్ భార్గవ్

గుత్తి: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాన్ని సోమవారం జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీ లించారు. సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. సిబ్బంది ఏమైనా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారా? అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సుమారు అర గంట పాటు ఆయన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్నారు.

చెరువు తూములను మరమ్మతు చేయండి

శింగనమల: శింగనమల రంగరాయుల చెరువు కింద నున్న తూములను మరమ్మతు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. చెరువు కింద నాలుగు తూములుండగా, అందులో మూడో తూము దెబ్బతినిందని, దీంతో నీరు రాక రైతులు పంటలు పెట్టుకోలేక పోయారన్నారు. వచ్చే రబీకి పంటలు సాగు చేయక ముందే తూము మరమ్మతు చేయాలన్నారు. అలాగే మిగిలిన తూములను మరమ్మతు చేయాల న్నారు. కార్యక్రమంలో వెంకటస్వామి, పుల్లయ్య, లక్ష్మీపతి, శ్రీనివాసులు, సుంకన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైవిధ్య పంటలు సాగు చేయండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

యాడికి/శింగనమల: రైతులు ఏక పంట విధా నానికి స్వస్తి పలికి వైవిధ్య పంటలను సాగు చేయాలని రేకుల కుంట శాస్త్రవేత్త కేవీఎస్ సు. దీర్, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిశోర్ సూచించారు. యాడికి మండల కేంద్రం తోపాటు రాయలచెరువు గ్రామంలో సోమవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించి రైతులకు పంటల సాగు, డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ పద్ధతులను వివ రించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల సాగులో రైతులు అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జహిరుణ్, రైతులు పాల్గొన్నారు. అలాగే శింగనమల మండలం లోని చాములూరు, కేశేపల్లి గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త భార్గవి, రేకు లకుంట సీనియర్ శాస్త్రవేత్త రాజన్న, వ్యవసాయ సిబ్బంది చందన, వీర స్వామి , రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అలవిగాని హామీలతో మోసం

- కూటమి ఏడాది పాలనలో పథకాలు అందక పేదల అవస్థలు
- ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.1806 కోట్లతో సంక్షేమం



నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీ హయంలో సంక్షేమ పథకాలు ఇలా..

పథకం	అర్హులు	ఖర్చు చేసిన మొత్తం (రూ.కోట్లల్లో)
విద్యాదీవెన, వసతి దీవెన	15,870	రూ.90.34
అమ్మఒడి	31,289	రూ.158.31
వైఎస్ఆర్ ఆసరా	8,700	రూ.132
పొదుపు సంఘాలు	5,116	రూ. 25
వైఎస్సార్‌చేయుత	20,370	రూ.26.43
పెన్షన్ కానుక	55,846	రూ. 565.75
ఇళ్ల నిర్మాణం	12,823	రూ.232
నేతన్న నేస్తం	5,867	రూ.55.67
వైఎస్సార్ బీమా	432	రూ.7.23
ముఖ్యమంత్రి సహాయనిధి	653	రూ.10
జగనన్న చేదోడు	2,070	రూ.6.43
వాహనమిత్ర	6,747	రూ.14.27
కోవిడ్ ఆర్థికసాయం	67,000	రూ.6.7

తాడిపత్రి రూరల్: అధికారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో అమలు కాని హామీలతో ప్రజలను దగా చేశారు. ఇంతవరకూ ఒక్క పథకం కూడా అమలు కాలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను రద్దు చేసిన చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే అమలు చేస్తానన్న సూపర్ సిక్స్ పథకాలను శఠ గోపం పెట్టారు. సూపర్ సిక్స్‌ను నమ్మి ఓట్లు వేసి మోసపోయమని ప్రజలు పశ్చాతాపపడు తున్నారు. అయినా ముఖ్యమంత్రి కడపలో జరి గిన మహానాడు వేదికలో మరోసారి ప్రజలను మోసం చేసే మాటలతో అరచేతిలో వైకుంఠం చూసి సూపర్‌సిక్స్ పథకాలను పక్కన పడేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆరోగ్యశ్రీ, నాడు–నేడు, రైతు భరోస కేంద్రాలు, అమ్మఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోస కింద పెట్టు బడి సాయం, రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్, విద్యార్థులకు వసతి, విద్యాదీవెన తదితర పథ కాలను అటకెక్కించారు. గత ప్రభుత్వం వైఎ స్సార్ చేయూత, ఇంటింటికీ రేషన్, చేనేతలకు ఆర్థికసాయం, ఆటోడ్రైవర్లు, వీధి వ్యాపారులకు రూ.10 వేలు చొప్పు సాయం అందజేసింది. ఈ పథకాలకు ముఖ్యమంత్రి తూట్లు పొడిచారు. కొందరు వృద్ధులు, దివ్యాంగుల పింఛన్లను నిలి పివేసి, వారి కడుపు కోతకు కారణమయ్యారు. ఇంటింటికీ రేషన్‌కు మంగళం పాడారు. ఆరోగ్య శ్రీకి నిధుల కేటాయింపులో జరుగుతున్న జాప్యంతో ఆ పథకం కింద అరకొర సేవలే మిగి లాయి. ఉచిత బస్సు పథకం పక్కన బెట్టారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అంతంతమా త్రమే. ఇలా చెప్పుకుంటూ పోతే కూటమి ప్రభుత్వం వైఫల్యాలకు అంతే ఉండదు.

వైఎస్సార్‌సీపీ హయంలో రూ.1806కోట్లతో సంక్షేమం

2019–2024 మార్చి వరకూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో తాడిపత్రి నియోజక వర్గం లో దాదాపు రూ.1806 కోట్లతో సంక్షేమం కార్య క్రమాలు జరిగాయి. ఐదేళ్ల కాలంలో ప్రజల సంక్షేమం గురించి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలను ఖర్చు చేశారు. అప్పట్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సైతం ప్రజలకు చేదోడు వాదోడుగా ఉన్నారు. నియోజక వర్గంలో ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు. ముఖ్యమంత్రి అమలు చేసిన పథకాలు తాడిపత్రిలో అర్హు లందరకీ అందేలా ఏర్పాటు జరిగాయి.



నిరుపయోగంగా ఉన్న రైతు భరోసా కేంద్రం

పథకాలను అమలు చేయాలి



ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేయాలి. పథకాలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారు. వారిని నమ్మించి మోసం చేసేం దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పథకాలను అమలు చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారు.

– రంగయ్య, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి

జాగ్రత్తలు తీసుకోండి

శింగనమల: మలేరియా రాకుండా ప్రజలు జాగ్ర త్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి శంకర్ నాయక్ సూచించారు. మలేరియా మాసోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని చక్రా యిపేట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మలేరియా లక్షణాలు కనిపించినందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. దోమల నివారణకు గృహాలు, పశువుల షెడ్లలో మెలాథియన్ ద్రావణం స్ప్రేయింగ్ చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ధికారి సత్యనారాయణ, యూనిట్ అధికారి మద్దయ్య, సూపర్ వైజర్లు శ్రీధర్‌మూర్తి, అశ్వర్థనారా యణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, పంచా యతీ కార్యదర్శి వినతి, ఆరోగ్య కార్యకర్తలు విజయ్ కుమార్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాదారులను అరెస్టు చేయాలి'

గుంతకల్లు రూరల్: గుంతకల్లు మండల తహసీ ల్దార్ ఇచ్చిన నివేదికను ఆధారంగా భూకబ్జాదారు లైన వెంకటేశ్వర్లు, గోపాల్‌ను అరెస్ట్ చేయాలని కోరుతూ సోమవారం గుత్తిలో జరిగిన కలెక్టర్ గ్రీవె న్స్‌లో మాధవరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. గుంతకల్లు మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో 63 సర్వే నెంబర్‌లో వెంకటేశ్వర్లు, గోపాల్ ఎకరా భూమిని కబ్జా చేశారని, ఈ విషయం తహసీల్దార్ విచారణలో తేలిందన్నారు. వెంటనే వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

బాధ్యతల స్వీకరణ

శింగనమల: శింగనమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కవిత సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆమె మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు మాత్రమే ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరంకు సైన్స్ గ్రూపుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం ఉందన్నారు.

వెన్నుపోటు దినం విజయవంతం చేయండి



పుట్లూరులో పోస్టర్లను విడుదల చేస్తున్న సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్

పుట్లూరు: నార్పలలో ఈ నెల 4న నిర్వహించే వెన్ను పోటు దినం కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజా నాథ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రం లోని ఎంపీపీ బి.రాఘవరెడ్డి నివాసం వద్ద వెన్ను పోటు దినంకు సంబంధించిన పోస్టర్లను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన విడు దల చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలను ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైయ్యిందన్నారు. కేవలం కక్ష సాధింపు చేస్తూ ప్రతి పక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అన్ని వర్గాలనూ మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మం డల కన్వీనర్ నాగేశ్వరరావు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు రామాంజనరెడ్డి, మహేశ్వరరెడ్డి, రవిచంద్రారెడ్డి, ఓబులేసు, రామాంజనేయులు, నాయకులు బం డ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, మడుగుపల్లి నాగేశ్వరరెడ్డి, జేఠ రోపేట మహేశ్వరరెడ్డి, రమణారెడ్డి, విష్ణునారాయణ, ప్రసాద్, నారాయణస్వామి, రమణారెడ్డి, మాబుష హేబ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

యాడికి: అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాలనూ మోసం చేసిన కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళదామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు తెలిపారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 4న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యం లో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం రాయలచెరు వులో విడుదల చేశారు. కార్యక్రమంలో నాగేష్, రషీద్, సుబ్బయ్య, హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం



బాధితులను పరామర్శిస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి, శైలజానాథ్

తాడిపత్రిటౌన్: అధైర్యపడొద్దు అండగా ఉంటామని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, శింగన మల సమన్వయకర్త శైలజానాథ్ టీడీపీ గుండాల దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. సోమవారం వారు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న యాడికి మండలం బోయరెడ్డిపల్లికి చెందిన మారుతి , పెద్దపప్పూరు మండలం తిమ్మనచెరువు గ్రామానికి చెందిన ఓబులేసు, రాజు, నాగేంద్ర, ఓబులేసును పరామర్శించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ దాడులతో వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్నారని, దాడులు, అక్రమ కేసులకు భయ పడే ప్రసక్తే లేదన్నారు. దాడులకు పాల్పడిన దుం డగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎ స్సార్‌సీపీ మహిళా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పేరం స్వర్ణలత, యాడికి మాజీ జెడ్పీటీసీ వెంకటరామి రెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, బీసీ మల్లికార్జున, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడి మృతి

బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీలో వర్కర్‌గా పని చేస్తున్న పవన్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పార్వతి తదితరులు మృత దేహానికి నివాళులర్పించారు. దహన సంస్కారం కోసం మృతుడి కుటుంబీకులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పం చాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సీఐటీయూ నాయకుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి'

పెద్దపప్పూరు: మండల వ్యాప్తంగా ఇంటి స్థలాలు లేనివారిని పట్టాలిచ్చి పక్కా గృహాలు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చింతా పురు షోత్తం సోమవారం తహసీల్దార్ బాలాజీరాజుకు వినతిపత్రం అందజేశారు.అలాగే నూతనంగా బియ్యకార్డుదారులకు పంపిణీ చేయబోయే కార్డు లపై తప్పనిసరిగా నరేంద్రమోదీ ఫొటోను ముద్రిం చాలని ఎమ్మార్పీస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఆది నారాయణ డిమాండ్ చేశారు.

మోసకారి చంద్రబాబును సాగనంపుదాం



గుత్తిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి



పామిడిలో వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల చేస్తున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవీఆర్, పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి

గుత్తి/పామిడి: మోసకారి చందబాబును ఇంటికి సాగనంపి, మరోసారి సీఎం సీటులో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కూర్చోబెట్టే వరకూ విశ్రమించ బోమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి అన్నారు. గుత్తిలోని కేఎం ఫం క్షన్ హాల్లో సోమవారం జూన్ 4న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవం సన్నా హాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందన్నారు. చంద్ర బాబు మోసాలు ఇపుడిపుడే ప్రజలకు తెలుస్తున్నా యన్నారు. సూపర్ సిక్స్‌తో పాటు మొత్తం 140 హామీలు ఇచ్చారన్నారు. ఏడాది పాలన పూర్తయినా ఇంతవరకూ ఒక్క హామీని కూడా అమలు చేయలే దన్నారు. డైవర్షన్ పాలిటిక్స్, కక్ష సాధింపు రాజకీ యాలకు తెరలేపారన్నారు. వైఎస్సార్ సీపీ నాయ కులు, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాం గాన్ని పక్కన బెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలు, కుట్రలు, కుతంత్రాలతో నాలుగు సార్లు సీఎం అయ్యారన్నారు. ఒంటరిగా పోటీ చేసే సత్తా చంద్ర బాబుకు లేదన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్ని కల్లో మన సత్తా చాటుదామన్నారు. ప్రజలు చంద్ర బాబుకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాలను , మోసాలను, దౌర్జన్యాలను, అక్రమ కేసులను ఎండ గడుతూ ప్రజ లకు కూటమి నాయకులు ఎలా మోసం చేస్తున్నారో తెలియజెప్పడానికే ఈ నెల 4న వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందరూ తప్ప కుండా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనం తరం వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ విశాలాక్షి, మున్సి పల్ వైస్ చైర్మన్ బిందె వరలక్ష్మి, పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, మాజీ కనీ ్వనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, వాణిజ్య విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి సీవీ రంగారెడ్డి, జిల్లా నాయ కులు గురు ప్రసాద్‌యాదవ్, మల్లయ్యయాదవ్, డాక్టర్ శాంతి ప్రియ, ప్రియాంక, రామసుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైస్ ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- పామిడిలోని అనిమిరెడ్డి ఫ్యాక్టరీలో సోమవారం వెన్నుపోటు దినం పోస్టర్ల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డితో పాటు పార్లమెంటు పరిశీలకుడు నరేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలను ఎండగడుతూ ఈనెల 4న గుంతక ల్లులో నిర్వహించే వెన్నుపోటు దినం బైకు ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. అనంతరం వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు నాగూరు ఈశ్వర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, వైస్ కనీ ్వనర్లు సల్లావుద్దీన్, హరినాథ్‌రెడ్డి, జిల్లా నాయకులు బోయ రామచంద్ర, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సాకే ఓబులేసు, అనుంపల్లి సూరి, సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశం

గుంతకల్లు రూరల్: పట్టణ శివారులోని న్యాక్ శిక్షణ కేంద్రంలో ల్యాండ్ సర్వేయర్, ఎలక్ట్రీషియన్ కోర్సుల్లో శిక్షణ తరగతులను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందురాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పి స్తామన్నారు. పదో తరగతి ఆపైన చదివిన వారం దరూ అర్హులేనని, ఆసక్తి గలవారు న్యాక్ సిబ్బంది సుధాకర్ (7013858450), శ్రీనివాసులు (8555841466)ను సంప్రదించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎంపిక

తాడిపత్రిటౌన్: పట్టణంలోని వివేకానంద స్కూల్ వ ద్ద సోమవారం ఉద్యోగ, ఉపాధ్యాయ సేవా సంస్థ కా ర్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థ పర్యవే క్షకుడు శ్రీరంగయ్య ఆధ్వర్యంలో కమిటీ గౌరవాధ్యక్షు డిగా గురప్ప, అధ్యక్షుడిగా రామాంజనేయులు, ఉపా ధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రామేశ్వ రెడ్డి, కన్వీనర్‌గా శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నార బోయిన శంకర్, ట్రెజరర్‌గా శ్రీరంగయ్య,మహిళా విభాగం అధ్యక్షురాలిగా గోమతి, కన్వీనర్‌గా విజయ లక్ష్మి, కార్యదర్శిగా లలితకుమారిని ఎన్నుకున్నారు.

ఏపీలో పన్నులెక్కువ.. పథకాలు తక్కువ

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాబూరావు



ధర్నాలో ప్రసంగిస్తున్న బాబూరావు

గుంతకల్లు టౌన్: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత సంక్షేమ పథకాలకు తిలోదకాలు పాడి ప్రజలపై పన్నుల భారం మోపిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు ధ్వజ మెత్తారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పెంచిన ఆస్తి పన్నులు, విద్యుత్ ఛార్జీలను ఉపసం హరించాలంటూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కూటమి సర్కారు ఏడాది పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. తాము అధికారం లోకి వస్తే స్మార్ట్‌మీటర్లను పగులగొడతామన్న నారా లోకేష్ ఇప్పుడవే స్మార్ట్ మీటర్లను ఇళ్లకు ఎలా బిగిస్తున్నారని ప్రశ్నించారు. ఆదానీ లాంటి కార్పొ రేట్ దిగ్గజాలకు మేలు చేసేందుకు ఇళ్లకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లు భవిష్యత్తులో ప్రజల మెడలకు ఉరి తాళ్లు అవుతాయన్నారు. నిలువ నీడ లేని పేదోడికి రెండు సెంట్ల జాగా ఇవ్వలేని చంద్రబాబుకు మాత్రం కుప్పం, హైదరాబాద్, అమరావతి ప్రాం తాల్లో ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు దేనికని నిలదీశారు. గుంతకల్లులో గెజిట్‌కు విరుద్ధంగా వేలం పాట దారులైన ఎమ్మెల్యే మనుషులు దౌర్జన్యాలు చేస్తూ వీధి వ్యాపారస్తుల నుంచి పెద్ద మొత్తంలో సుంకం వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. పేదోళ్ల పొట్టకొట్టడం సబబేనా అని ప్రశ్నించారు. పెంచిన పన్నులు, కరెంట్ ఛార్జీలు ఉపసంహరించుకోవాల ని, పేదలకు ఇళ్లస్థలాలివ్వాలని, సుంకం వసూలు చేయడాన్ని ఆపకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తూ మున్సిపల్ కమిషనర్ నయీమ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్ర మంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.శ్రీ నివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి, నాయకులు నాగరాజు, రమేష్, వై.శ్రీనివాసులు, జ్యోతి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి



తాడిపత్రిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

తాడిపత్రిటౌన్/గుంతకల్లు/పామిడి/యాడికి/పెద్దవడుగూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. తాడిపత్రి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం సీపీఐ నాయ కులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భం గా చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను పేదలకు అంద జేస్తానని వాగ్దానం చేసాడన్నారు. అధికారంలోకి వచ్చి సంవ త్సరం అవుతున్నా ఇంత వరకు వాగ్దానాలు అమలు చేయక పోవడం దారుణం అన్నారు. అలాగే పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ప్రభుత్వం ద్వారా స్థలం అందించి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే నిరుపేదలకు స్థలాలు అందజేసి, ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు అందజేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేసారు. అనంతరం తహశీల్దార్ రజాక్‌వలికి వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో పట్టణ సహాయకార్యదర్శి శ్రీరాములు, సూరి, రమణ, నాగేంద్ర, సావిత్రమ్మ, అబ్రహం, పాతిమా, రత్న మయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అలాగే గుంతక ల్లులోని ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. నాయ కులు మాట్లాడుతూ పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాం తాల్లో మూడు సెంట్లు సల్లాలను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వీరభద్రస్వామి, మహేష్, రాము, గౌస్ తదితరులు పాల్గొన్నారు. పామిడిలో నిర్వహించిన ధర్నాలో సీపీఐ నాయకులు కే రహీమ్ ,నాగరా జు, ఇమాములు, రాముడు, బాబాఫక్రుద్దీన్, సూర్యనారాయణ రెడ్డి, దూద్‌వలి, ప్రసాద్, సారాబీ, ఫక్రున్నీ, లక్ష్మీదేవి, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే యాడికి తహసీల్దార్ కార్యా లయం ఎదుట నిర్వహించిన ధర్నాలో సీపీఐ తాడిపత్రి నియో జక కార్యదర్శి రంగయ్య, మండల కన్వీనర్ మహమ్మద్ రఫీ, నాయకులు రాముడు, రాఘవ, శివన్న, నాగరంగయ్య, చిన్న కుళ్లాయి రెడ్డి, ప్రభోద రెడ్డి పాల్గొన్నారు. ఆదేవిధంగా పెద్దవడు గూరులో నిర్వహించిన ధర్నాలో సీపీఐ నాయకులు వెంకట్రా ముడుయాదవ్, సూర్యనారాయణరెడ్డి, పోలా రంగనాయకులు, సుధాకర్‌గౌడ్, ఓబిరెడ్డి, ఆదినారాయణ, నాగేంద్ర, రామయ్య, ఒంనారాయణ, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.